
పడగెత్తిన పాము, సీటెక్కిన సర్పంచి ఒకటే ఎప్పుడూ అని ఎల్లప్పుడూ శెలవిస్తుంటాడు బాల నాగన్న.

మన్నుదిన్న పాము, మడి దున్నే రైతు, మంత్రసాని అప్పుడే తీసిన బిడ్డ ఎప్పుడూ ఒకటేనని అప్పుడప్పుడూ చెపుతుంటాడు బాలనాగన్న

బాలనాగాన్నకిలా పాముల పోలికలతో, జనంతో మట్లాడటం - సామెతల్లాంటివి చెప్పటం అతని వృత్తికాదు. అలవాటు ఆ పాముల పోలికున్న మనుషుల్ని వదిలేసి పాముల పని పట్టడం అతని వృత్తి.

గుళ్లకమ్మ ఆ వూర్ని పాములా చుట్టుకుంటే నాగల దిన్నె ఆ వూర్ని తాకుతూ వుంటుంది. ఆ వూరి పొలిమేరల్లో నాగ ప్రతిష్ఠచేసి నలభై ఎకరాల పొలం రాశారు పూర్వీకులెవరో, ఆ ఆయిపేజలోనే నగులయ్య నైవేద్యం పూజారి, బాలనాగన్నల భుక్తి, ఎండోమెంటు వాళ్ల ఇన్స్పెక్టరు పై ఖర్చు కూడా పసందుగానే గడుస్తుంది.




ఆ "గ్రామం పెద్దలు" చెప్పే కథలువింటే అదంతా ఓ నాగలోకంలా అనిపిస్తుంది. పూర్వం ఆ పల్లెకు పాములు పహరా తిరిగేవి. పసిపిల్లల్లా పక్క_కొచ్చి పాలు తాగేవి బాలనాగన్న "బజ్జోవే"

అంటే జోల విన్న పసిపాపలా నిద్రపోయేవి. పాలకోసం గేదెల్ని గోవుల్ని పెంచేవారటగాని లేకపోతే పెంపుడు కింద పా ల్ని మాత్రనే పెంచేవారే।

ఆవూరి పొలాల నిండా పాములు ఆవూరి అదికార్ల బుర్రల్నిండా పాములు ఆవూరి పెద్ద(లే) పాములు

పాము అంత పూజనీయం అయినపుడు పాములు చిన్నపిల్లల్లా. పెంపుడు కుక్కల్లా, పిల్లిలా చుట్టు, చుట్టూ తిరుగుతున్నాకూడా పాముని చంపకూడదనే నియమం ఏంలేదు ఆ వూరికి.

యిపుడుకూడా ఆ వూళ్లో పాముల్ని, పాముల్లాంటి వాళ్లనీ పాలుపోసి పెంచుతున్నారు పాముల్ని విష జంతువని చంపేస్తూనే వున్నారు నాగ ప్రతిష్టలు, నాగ తిరునాళ్లు జరుపుతూనే ఉన్నారు.

"వుఁరొడలి వెళితే వూరు సేరిందాకా సెప్పరేం" అనేవాడు బా-నాగన్న

బాలనాగన్న నల్లగా-బలంగా బలిసి నిల్చున్న పాములా వుంటాడు అతని

# భుజంగ ప్రయాతం



*

మాటలు కడుపు నింపే ఆహారంలా వుంటాయి. వూదే నాగస్వరం - నాగులకు ఆటలా వుంటుంది అతని మాటలు ఆలోచనలు ఎదుటివాళ్లననుసరించివుంటాయి అలా అని పాముల్లా విషం కక్కవు. అతను స్థానికంగా తరతరాలుగా అక్కడే వుంటున్నాడు పాముకాట్లకు అతను ఆస్థాన వైద్యుడా వూరికి పూర్వీకుల చిన్న పూరింట్లో వుంటూ వుంటాడు ఆ కుటుంబంలో పెద్దకొడుకు పెళ్లి, సంసారం లేకుండా పాము మంత్రాలతో, చిరు వైద్యాలతో ఆ వూరికి సేవచేస్తూ గడపాలనే ఆచారం అనాదిగా ఆ నిర్ణయం వున్నాయి. అయితే బాలనాగన్న పెళ్లి చేసుకోలేదుగాని ఓ నాగకన్యను తెచ్చి పెట్టుకున్నాడు. బాలనాగన్నకు భార్యలా ఆతన్ని కాచుకుని, నమ్ముకొని వుంటోంది కాబట్టి ఆవిడని ఆవూరి జనం "నాగి" అని పిలుస్తారు. నియమం తప్పాడు కాబట్టి బాలనాగన్న మంత్రాలు మునపటిలా పనిచేయటం లేదనే అనుమానంకూడా ఆవూరి ప్రజలకు అనుమానం రాకపోలేదు బాలనగన్న మంత్రంవేస్తే కదిలేపాము నిలుస్తుందని, కాటేసే పాము కదలకుండా నిలబడుతుందని, మంత్రాన్నిమించి నడిచిన పామేదైనా వుంటే మర్నాటికల్లా చచ్చి పడుంటుందని, పాలిచ్చే పుట్టలో పాము వచ్చి నిల్చుంటుందని ఊళ్లో కుర్రకారు అనుకుంటుండేవాళ్లు

బాలనాగడు పాముల్ని పడతాడన్నా ప్రెసిడెంటు ఆవూళ్లో ఓట్లు పడతాడన్నా ఆవూళ్లో ఎవరికి వింతగా వుండేదికాదు తేడా ఏదన్నా వస్తే, పాములు బాలనాగడ్ని కాటువేస్తాయేమోగానీ, ఓట్లేసే ప్రజలు మాత్రం ప్రెసిడెంట్ల 'అయ్య' నుంచి కొడుకునాకా విశ్వాసంగా సేవ చేస్తూనే వున్నారు. బాలనాగడికి ప్రెసిడెంటు పిలుపు వచ్చింది బాలనాగడు పామును జూసిన కప్పలా ముందు కురికేడు పూరి వైపు.

ఎర్రినాయుడు మాటల్తో ప్రజల్ని నాగస్వరం విన్న నాగుబాముల్లా వూగిస్తాడన్న సత్యం బాలనాగడికి చిన్నప్పటి నుండి విన్న నానుడి తనలాగే ఎర్రినాయుడు, చదువుకోలేదు బడికెళ్ళ మంటే చింతోపులో ఆడేవాడు. యింతకూ బాలనాగడికి ఎర్రి నాయుడి పిలుపెందుకో అర్ధంగాకుండా వుంది జెర్రిపోతు మెలికలా

"ఏరా! నాగా కనిపించటం మానేశావేం "

"లేద్దొరా! నేనేడ బోయేది. తమరి సేవ చేసుకుందామనే దొరా! యిట్టా వచ్చిండి తెలివియ్యండి "

"ఎలచ్చన్లు వస్తున్నాయిగా మల్లా

ఓ మంచి మిన్నాగు ఇసం చూడు. ఎలచ్చన్లలో నేనుంచుంటున్నా గదా! మనోళ్లంతా ఏటంటున్నారు అంతా మనకే ఓటెయ్యాలిరా బాలనాగ,"

"దానిదేముందిలే దొరా? మీరడగాల మీరేద ఎయమంటే ఆడ ఎయ్యడ వేగా! మీ మాటగాదంటే వాన పాము లమైపోము దొరా!"

"మరి అదేంది అప్పలనాయుడి మురా మొన్న గూడెంవచ్చి యవ్వారం చేశారటగా ఏందిరా అది నువ్వు మనోడివి గనక శెప్తుండా"

"కుర్ర నాయాళ్లకి పనేముందిలే దొరా! ఎదో సెపుతుంటారు అయినా పెద్దోరికినేసెప్పేదేముంది దొరా తమకి"

అప్పలనాయుడికి, ఎర్రినాయుడికి ఇద్దరికి విషంకావాలి, రెండు తలల శిఖండి పాముకి శరీరం ఒక్కటే అయితే మొదటి తల ఎర్రినాయుడు, రెండోతల అప్పలనాయుడు ఆవూరికి. ఓతల కాడితే రెండోతల నేనున్నా నంటు పైకి లేస్తుంది

ఏతల ముందటికి పోయినా విషం కక్కడం ఖాయం అనుకున్నాడు బాల నాగడు. మనకెందుకులే అనుకుంటే ఉండనీయటంలేదు. "సచ్చే సావ యిందే" అనాకున్నాను బాలనాగడు. ఏం చేయటానికి పాలుపోవటం లేదు బాలనాగడికి.

○ ○ ○

అప్పలనాయుడు చెప్పిన మాట వింటుంటే ఒళ్ళంతా పొడపాము ఊది నట్లయింది బాలనాగడికి


"ఎర్రినాయుడు పిలిపించాడంటగా" గూడెం వాళ్ళంతా ఏవంటున్నారు.

"ముందుబోతే గొయ్యి, వెనకబోతే నుయ్యిలాగుంది బాలనాగడికి. ఏవం టారు దొరా"

"ఓరి! నీ యవ్వ! ఏం తెలినోడికి మల్లే మాట్లాడతావేరా. నేర్చుకున్నార్రా మీరంతా. అద్సరే! యింతకి నేచెప్పిన పని ఏంచేశావురా."

"నావల్ల గాద్దోరా!" నిక్కచ్చిగా బాల నాగడు. "నాగుపామంటేమాటలా. ఎం టబడాల, స్వరం వూదాల, కాపేయాల. ఆదాట్నుబుట్టలో పెట్టాల సందేల పున్నమినాటికిగాని బాగా విషంఎక్కి వుంటది కన్నుమకుగైతే కాటేత్తది".

"కాటేయడానికి కందంట్రా పాముంది యింతకి ఎర్రినాయుడికి ఏమనూకలునా




యంటావ్, సరేబో. విషం విషయం కడుపులోనే వుండాల గొంతుదాకావస్తె, గుండెలాగిపోతాయ్" బాలనాగడికేం పాలుపోవటంలేదు. కదలొద్దంటే కప్ప కోపం కరవొద్దంటే పాముకోపం అన్నట్టయింది బతుకు-

ం ం ం

ఎలక్షన్‌లో భుజంగం గెలిచాడు, ఎర్రినాయుడు, అప్పలనాయుడు ఒకే రథంపై వూరేగారు భుజంగంతోపాటు

బాలనాగడికి, కుక్కిమంచలో పడుకంటే ఆకాశం పెద్దపాములా నోరు తెరచుకు మీద బడేట్టుంది. ఒళ్ళంతా తిరుగుతున్నది నాగపాము కోరల్లో విషం అంతా ఒంట్లోకివచ్చినట్లు ఓరుగుడు. చెడ్డచెయ్యకపోయినా పాము కనిపిస్తే చంపాలనిచూసే మనిషిని చూస్తే బాలనాగడికి విపరీతమైన ద్వేషం—

- అప్పనాయుడికి, ఎర్రినాయిడికి మధ్య బాలనాగడు. ఎర్రినాయుడి నవ్వులో రాజకీయం. అప్పలనాయుడి కళ్ళల్లో కౌటిల్యం బాలనాగడికి కనిపించటంలేదు. రెండు తలల శిఖండికాటు తిన్న బాలనాగడు,- నిర్జీవంగా బాలనాగడు -

కౌటిల్యుడి రాజకీయం. రాక్షస మంత్రి నాగకన్య ప్రయోగం లాంటి కుటిలత్వం- ఎర్రినాయుడు, అప్పలనాయుడు మధ్యవచ్చి గెల్చిన భుజంగానిది- బలిహారణ బాలనాగడు. ★